వప్రవనులో ఎక్కడో గాయంపడింది.

లోతుగా, చెరపలేని గాయంపడింది. ఇంటికి వెళ్లాలంటే మనస్కొప్పలేదు. ఇంటికి వెళ్ళేవరికి కమల ఎదురొస్తుంది; పాక్షికలిగా. అందంగా నవ్వుతుంది; అది చూడ్డానికెంతో బావుంటుంది కాని అసలు ఇంటికెళ్ళాలని లేదు. తనమీద తనకే అసహ్యంగా వుంది.

దేవికో అందరూ తనని హీనంగా చూస్తున్నట్టుంది. ఇన్నాళ్ళూ గుడ్ మార్నింగ్ సార్ అని విష్ చేసే గుమాస్తా గోపాలరావు ఇవాళ ఉట్టి "హౌడుయూడూ తో ఒదుల్చుకున్నాడు తనని; ఎంత తేడా. అది!

ఐనా ఒకరు తనని చులకన చేశారని ఏముంది; తనకి తనే చులకనఅయ్యేడు; చేసుకున్నాడు కాని అది నిజంగా అంతపొరపాటా? చక్కని విద్యార్హతలున్న కమలని, చురుగ్గా, ప్రిసైజ్‌గా పన్లు చేయగల కమలని. ఆమె కేవలం తన భార్యకదా అని ఇంటో నెతూరో ని దినమంతా కాలక్షేపం చేయమనడం అన్యాయం కాదా? అభివృద్ధిలోకి రావలసిన తన కుటుంబం పరిస్థితి ఆమె ఉద్యోగంచేస్తే మెరుగవుతుంది. కదా!.. అని ఆమెని ఉద్యోగానికి పంపేడు తను.

అందులో హైన్యం ఏముంది? ఇంట్లో ఇంటి సామాను అప్పుడెట్టేది కావాలి ఫర్నిచర్ కావాలి స్వంతఊర్లో వుంటున్న అవిభక్త కుటుంబానికి నెలకి రెండువందలు పంపాల... ఇవన్నీ తన వొక్కడి జీతంతో ఎలా సాధ్యం?

...ఇప్పుడు పాయసంలో రాయి వచ్చింది.

కమలని ఉద్యోగం మానెయ్యమని చెప్తే... కమల ఎందుకని అడుగుతుంది. కమలతో ఈ కారణం ఎలా చెప్పడం? ...

ఇది అయిదారు సమస్యలు జమిలిగా కలిసి పోయిన తోరణం—

వచ్చి పార్కులో బెంచి మీద కూర్చోగానే పైన చెట్టుమీద కాకి రెట్టవేసింది "ఛీ" అని అసహ్యించుకున్నాడు. శేషావతారం మాట గుర్తొచ్చింది.

కమల ఆఫీసులో పనిచేసే సీనియర్ కర్క్ శేషావతారం. తనకు చాలానమ్మదగిన మిత్రుడు.

మధ్యాహ్నం తనతో "ఇలాంటి విషయాలు ఏమిటి, ఎలా అంటే స్పష్టంగా చెప్పటం కష్టం. కాని వ్యవహారం చెయ్యి జారకముందే జాగ్రత్త పడటం మంచిది' అన్నాడు

'ఏమిటి?" అని అడిగితే అప అడక్కు అని ముందే చెప్పానుగా అన్నాడు.

ఇన్నేళ్ళ తమ పరిచయాన్ని పురస్కరించుకుని తన హితైషిగా శేషావతారం చెప్పిన మాట అది. ఇదే సంగతి యింకెవరైనా చెబితే వాడి గూబ పగలగొట్టేవాడు. కాని శేషావతారం!

అసలు, కమల ఏం చేస్తుంటుంది? ఎలా అడగటం అసలు తన అనుమానాన్ని బయటికి కనిపింతకుండా ప్రవర్తించటం ఎలా?

కృష్ణమూర్తికి కమలమీద అనుమానంకన్నా కమల తన పరిస్థితిని గుర్తిస్తే ఎలా అన్నదే



పెద సమస్య అయింది. ఎదురుగా ఆడుకుంటున్న పిల్లల్ని చూడగానే తన కొడుకు రమేష్ జ్ఞాపకం వచ్చాడు కమల. తల్లి! పదేళ్ళ కాపురం తర్వాత. రెండేళ్ల ఉద్యోగం తర్వాత తను కమలను అనుమానించగలడా?

పార్కులో లైట్లు వెలిగి ఎంతసేపయిందో, జనం తగ్గిపోయారు. వేసవి గాలికి కొమ్మలు నెమ్మదిగా వూగుతున్నాయి. పిల్ల పంపు కారి పోతోంది. రేడియోలో ఇంగ్లీషు వార్తలు వస్తున్నాయి. వెళ్ళాలి. ఇంటికి వెళ్ళాలి. మామూలుగా ప్రవర్తించాలి లేకపోతే కమల అనుమానిస్తుంది.

ఆదేమిటోగాని, కమలకు తన గురించి ఎంత తెలుసో, తనకు కమల గురించి అంత తెలియదు.

ఈ విషయం కమల చాలా సార్లు తనకు తెలియకుండానే నిరూపించింది.

కమల రొటీన్ అంతా తనకు తెలుసు. కమల ఏ మూడ్‌లో ఎలా ప్రవర్తిస్తుందో. ఎన్నిరకాలుగా నవ్వుతుందో. ఎలా అలుగుతుందో. ఆ అలక ఎలా తీర్చాలో తనకు తెలుసు లోపల భయపడు తున్నా. తనను చూసి పైకి తెచ్చి పెట్టుకున్న గాంభీర్యంతో ఎలా మసలుతుందో. చిన్న చిన్న విషయాల్లో ఎలా గాభరాపడుతుందో మొదలైన చాలా విషయాలు తనకు తెలుసు. ఐనా తెలుస్తున్న కొలదీ తనకు ఆమెను గూర్చి తెలియనిది ఎంతో తెలియకుండానే పోతున్నది.

కమల చాలా మంచిది. తనను. కంటికి రెప్పలాగా చూసుకుంటుంది. కమలకు తనంటే

చాలా ప్రేమ. అవన్నీ నిజమే. కాని కమల హృదయంలో చాలా సంగతులు ఉన్నాయి.

గుమ్మం తట్టేవరకి ఏదో పత్రిక పేజీలు తిర గేస్తున్నదల్లా వచ్చి తలుపుతీసి, "ఏమిటింత ఆలస్యం?" అంది.



# విజయ

# అద్వంయుది మంకలు

ప్రశ్న అడగలేదు. కమల తనకన్నా ముందు ఎప్పుడూ తినదు.

కమల తన ప్రవర్తనను గుర్తించకుండా తను కమలను సునిశితంగా గమనించడం ప్రారంభించాడు.

కమల యిదరికి అన్నం వడ్డించి కూర్చుంది.

"నాకిదంతా ఎటదోయ్ తీసెయ్..." అన్నాడు ఇంత అన్నం చేత్తో లేపి.

"బాగుంది. అంతా తీసే మరి మీరు తినే దేమిటి? నెమ్మదిగా తినండి; నేకూడా ఇంటాగా

"బయట టిఫిన్ చేసి వచ్చానోయ్. నాకేం ఆకలిగా లేదు. ఏదో నువ్వు తినమన్నావని ఇలా కూర్చున్నాను గాని." అన్నాడు కృష్ణమూర్తి ఎడంచేత్తో పొట్ట నిమురుకుంటూ

"బయట టిఫిన్ తినటం. అన్నం ఎక్కక పోవటం"

"ఇంటికొస్తే నువ్వు పెట్టేదానవుగా. అదే అనుకోరాదు?

మీతో మాట్లాడలేను నేను గాగా టైంకి వచ్చేసి ఈ పొయ్యిదగర ఋకోపం చూస్తూ వంట చేస్తాను. మీరేమో బయట టిఫిన్లు చేసి వస్తారు ఇంకెందుకు నాకొక్కదానికే వండుకున్నానా మిటి? మీరు తినేనే నేనుకూడా తీసేసాను. అంది కమల ఉడుకుమోత్తనంగా

కృష్ణమూర్తికి నవ్వొచ్చింది

"పోని నువ్వింత తొందరగా ఇంటికెందుకొస్తావు? ఆఫీసవగానే కాసేపు అలా షికారెళ్ళి ఏ పార్కులోనో కాసేపు కూర్చుని, తీరిగ్గా ఇంటికి రా. సెగా నాకేది సయిస్తుందో ఏది సయించదోనని నువ్వింత భయపడటమెందుకు? నీకు తోచిందేదో చేసెయ్ లేదా వంటమనిషిని పెడదాం" అన్నాడు.

"ఇదెప్పటినుంచి?" అంది కమల. కమల నయనాల్లో నీళ్ళు.

మరి తినలేకపోయింది కమల. కంచంతీసి పక్కన పెట్టి చెయ్యి కడుక్కొంది. కృష్ణమూర్తికి కూడా ఓదార్చే ఓపిక లేదు.

లైట్ తీసివచ్చి పడుకుంది కమల కొడుకు పక్కగా.

కృష్ణమూర్తికి ఏం చెయ్యాలో పాలుపోలేదు.

"నువ్వు తినక పోవటం బాగుండలేదు కమలా" అన్నాడు కృష్ణమూర్తి కమల జుట్టు నిమురుతూ.

కమలకి దుఃఖం పొంగి పొర్లి వస్తోంది.

"ఎందుకలా కుములావు కమలా. ఇంటికి రాగానే వంటింటి ముందరేసుకోవటం ఎవరికైనా విసుగ్గానే వుంటుంది. ఈ మాత్రానికే నువ్వింత బాధ పడాలా?" అన్నాడు.

"మీరు తినకపోవటం బాగుంది గదూ?" అంది కమల ఏడుపు గొంతుకతో.

"సారీ కమలా. నా ఒంట్లో ఇవాళ ఏం బావుండలేదు" అన్నాడు కృష్ణమూర్తి.

కమల దిగ్గున లేచి కూర్చుంది.

"ఏ ఇంగా?" అంటూ అతని నుదురు పట్టి చూసింది.

"అవునండోయ్. టెంపరేచర్ కూడా వున్నట్టే వుంది. మీరు తినకపోవటమే మంచిదయింది. అయినా మీకీసంగతి రాగానే ఎందుకు చెప్పలేదు. ఇలా వున్నప్పుడు హోటల్లో టిఫినెందుకు చేశారు?" అంది చిరుకోపంతో.

కృష్ణమూర్తి నవ్వుతూ కమల చేతిని మృదువుగా నొక్కుకున్నాడు

పాలు తాగండి ఇవాళ్టికి అంటో వెళ్ళి పాలు వేడిచేసి తీసుకొచ్చింది.

"కమలా మరి నువ్వేంతింటావ్. పోనీ నువ్వూ కొంచెం పాలు తాగు." అన్నాడు కృష్ణమూర్తి బలవంతంచేసి తనగ్లాసులో వే సగం తాగించాడు.

"ఇంక పడుకోండి" "నిద్దరరాందే"

"జోకొట్టనా, జోలపాడనా?"

ఆ క్షణంలో కృష్ణమూర్తికి కమలమీద ఎక్కడలేని ప్రేమ ముంచుకొచ్చింది. ఇలాంటి కమల ఇంతమంచి కమల. తన అదృష్టదేవత లాంటి ఈ కమల - ఈ మెనిగురించి శేషావతారం మాటలు!?

ఆ మాటల నమ్మకాలమధ్య: ఈ గందరగోళంతో సంబంధంలేక కమల తల్లినిచేతుల్లో ఆ రాత్రి అదమరచి కన్నుమూయగలిగాడు కృష్ణమూర్తి.

తనేమీ జవాబు చెప్పకుండా చిన్నగా నవ్వేడు తనమొహంలో ఎక్కడా కృత్రిమత్వం కనిపించకుండా జాగ్రత్తపడాడు

"బావుంది. మీరేమో ఇలా షికార్లేసుకురండి బాబుకు లేనిపోనివన్నీ చెప్పి వెళ్ళట మెందుకు మరీ. వాడికి మోటారు కారును కొనుక్కొస్తా మన్నారుట ఇప్పటిదాకా దాని కోసం పేచీలు పెట్టిఇప్పుడే పడుకున్నాడు. మీరు తొందరగా వస్తారని మీకోసం టిఫిన్ తయారు చేసి, ఎదురు చూసేను"

"ఓ ఫ్రెండు కలిశాడు కమలా. మాటాడు కోటంలో టైం ఇట్టేగడిచిపోయింది." అన్నాడు కృష్ణమూర్తి.

ఎవరండీ ఆ ఫ్రెండు. మీ నోటి టిఫిన మీకుకాకుండా చేశాడు. పోనీ అక్కడెక్కడన్నా పెట్టించాడా?"

నవ్వేసి కాళ్ళూ చేతులు కడుక్కొని వచ్చాడు కృష్ణమూర్తి

కమల భోజనానికి ఏర్పాటు చేసింది.

"నువ్వింకా తినలేదా?" నోటిదాకా వచ్చిన

"లేవండి. కాఫీ తాగుదురుగాని మళ్ళీ ఈ గుక్కెడుకాఫీ కాస్త ఆలస్యమైతే అన్నం పెడదింటారు." అంది కమల కర్టెను లేపుతూ.

కాసేపు అటూఇటూపొర్లి లేచి మొహం కడుక్కొచ్చాడు కృష్ణమూర్తి.

కాఫీ అందించి వాణ్ణికూడా లేపి వాడిచేత నాలుగు అక్షరమ్ముక్కలు పలికిస్తుంటే మరీ ముద్దులొలుకుతున్నాడు. ఆ తరువాత వంటింట్లోకెళ్ళింది కమల

కృష్ణమూర్తి కొడుకును లేపి వాడికి పాఠాలు చెబుతూ, పత్రికచూస్తూ రేడియోవింటూ గడిపాడు. కాని మనసులోని ఆ అలజడి మాత్రం

# అద్దంమీది మరకలు

పోలేను ఫీ ఇంకా కమలను అనుమానించాలా ఎలా తనను తాను నమ్మించుకోవటం? తన ఆఫీసు పనిమనిషికి నలభై దగ్గిర పడుతున్నా యింకా పడుచుదానిలా కూనిలేట్టు పెట్టో తిరుగుతుంటుంది. కాని కమలకూ, వాళ్ళకూ ఎక్కడ పోలిక? ... పోలికంతా ఒక్కటే కనుపడదా ఆడదే!

మెరుపులాగా ఓ ఆలోచన తట్టింది.

మరో కొంచెం కాఫీ అడిగే నెపంతో వెళ్ళి కమలను బాగా పరీక్షగా చూశాడు. పాతికేళ్ళు దాటినా కమల ఇంకా యౌవనపు లోతు దానిలాగే తన పదింతలు ఇంకా ఎంత అందంగా వుంది! అలవాటైపోయి తనకు కమల మామూలుగాని ... ఆ చలిపన్నెచ్చు, కొంటెగా కదిలే ఆ పెదవులు, కమల ప్రత్యేకంగా అని అభిప్రాయం లేకపోయారా. పనులెన్ని యున్నా అందుకే ఇద్దర్ని వచ్చి తను ఏడేళ్ళపాటు. ఈ ఏడేళ్ళలో తనకు కమల మీది ఆ పునృతమైన కాంతి ఎలా నెమ్మదిగా తగ్గిపోతుందో! ఇప్పుడు కేవలం కోరిక — ఓసారి సినిమా చూడాలని బుద్ధి పుట్టినట్లుగా. ముందట తను కమలను ఎలా "అడ్మైర్" చేసేవాడు! ఆమె ప్రతి కదలికలోనూ అడ్మైర్ చేస్తూ కదలనిచ్చేవాడు కాదు. ఇప్పుడు పదింటికి పడుకుంటాడు, ఏడింటికో లేస్తాడు. రేడియో వింటూ పేపరు చూస్తూ టైం గడిపేసి స్నానం చేస్తాడు. పని తొందరలో యిప్పుడు తనతో పాటు స్నానాల గదికి రావటం లేదు కమల. తనే వీపు రాసేసుకుని భోంచేస్తాడు. ఎప్పుడైనా మూడ్ బావుంటే రెండు మాటలు మాట్లాడతాడు. లేకపోతే ముక్తసరిగా తినేసి లేస్తాడు. కూరలు బావుండకపోతే అనుకుంటాడు కూడా. ఇద్దరు ఆఫీసులకు బయలుదేరుతారు. ఇంక సాయంత్రం తాను ఎవరో స్నేహితులతో కబుర్లేసుకుని తిరిగి తిరిగి ఏ తొమ్మిదింటికో యింటికి వస్తాడు. తొందరగానే వచ్చినా, ఏ పత్రికో, పుస్తకమో ముందరేసుకుని కూర్చుంటాడు. కమల వంటింట్లో వుంటుంది. భోజనం - నిద్ర - ఆదివారాలు ఫ్రెండ్సుతో పేకాట. ఇనా రోజూ ఏం మాట్లాడుతాడు? ఎన్నాళ్ళని కమలను 'అడ్మైర్' చేస్తూ కూర్చోగలడు? కమలకి అది అవసరమా. కమలకు తను విసుగొచ్చాడా? ఈ ఊహతో కమలమీది "కాంతి" తోసుకొచ్చింది. కమలను అలానే జెడ పట్టి వెనక్కు తీసుకొని ముద్దు పెట్టుకోవాలనుకున్నాడు... కమల భుజంమీద చెయ్యేశాడు. కమల వెనక్కు తిరిగింది 'ఏమిటి?' అన్నట్టు చూసింది— ఆమె పెదాలమీద చిరునవ్వు. అందులో దాగిన సందేహం. "ఏమిటి అలా చూస్తున్నారు?" అంది.

కృష్ణమూర్తికి భయమేసింది. కమల గ్రహించిందేమోనని. తన పని తనకే కృత్రిమం కనిపించింది.

కమలకు తప్పకుండా ఏదో అనుమానం వచ్చే వుంటుంది.

'నిన్నిలా చూస్తూవుంటే ఏవో జ్ఞాపకాలొస్తున్నాయి' అన్నాడు.

"అలా చూస్తూ నించుంటే టైమైపోతుంది కూడా. పదండి. మీకేం యింటి పక్కనే ఆఫీసు నేనేమో ఫర్లాంగు క్యూలో నించుని ఎక్కాలి. లేటుగా వెళితే విసుక్కుంటారు పెధవ అబ్లిగేషన్స్."

కృష్ణమూర్తి మనసులో మళ్ళీ ఊ...హ.

"అబ్లిగేషన్!" అంటోంది కమల. ఏమిటి? మామూలుగా, ఇలాంటి సమయాల్లో కమలే పెనుక్కునేది.

"మీరు కూడా కొంచెం సహాయం చేస్తేనేం. కనీసం కుర్రాడికి తన్ని స్నానం చేయించి బట్టలు తొడిగి తయారు చెయ్యండి. పొద్దున్నా సాయంత్రం పని చెయ్యలేక చావొస్తున్నది. పనిమనిషి చేస్తే మీకు నచ్చదంటారు. నా చేత నౌకరీ చేయించటం మీకంత సరదాగా వుంటుంది మరి. కనీసం ఆదివారాలన్నా కొంచెం ఆసరాగా వుండొచ్చుగా. మళ్ళీ "స్పెషల్స్" కావాలి అయ్యగారికి." కాని యివాళ ఏమి మాట్లాడలేదు.

కొడుకు తినగానే తను యిద్దరికి వడ్డించింది. తను కూడా బుద్ధిగా తిన్నాడు. భోజనాలు కాగానే కంచాలు కడిగేసి, గిన్నెలన్నీ సర్ది, గబగబా మూడు టిఫిన్లలో ఉప్మా పెట్టింది. ఇంతలో ఆయావస్తే కొడుక్కు టిఫిన్ యిచ్చి ఆయా వెంట కొడుకును స్కూలుకు పంపించింది. తను చీర మార్చుకుని, చిల్లర డబ్బులు పర్సులో వేసుకుని యింటికి తాళం వేసి, టిఫిన్లతో మెట్లు దిగింది.

అంత నేర్పుగా, యంత్రంలాగా, ఓపిగ్గా కమల ఎలా పని చేస్తుందో చూస్తే కమలను అభినందించకుండా వుండలేకపోయాడు. ఆ క్షణిక తన్మయత్వంలో కమల ఎడం చేతివేలు నొక్కాడు. "బాగుంది!" అని నవ్వాపుకుంటూ



చిత్రం : కుమార్

కమల క్యూలో చేరింది. తను ఆఫీసు వైపు నడిచాడు.

• • •

కృష్ణమూర్తికి ఆఫీసులో ఏం తోచలేదు. పని చెయ్యలేకపోయాడు. తలనొప్పిగా వుందని సెలవు పెట్టి హోటల్ చేరాడు. ఒద్దనుకుంటూనే కమల ఆఫీసులోని శేషావతారానికి ఫోన్ చేశాడు. ఊరికే కబుర్లు చెప్పటానికి వస్తున్నానని చెప్పాడు. శేషావతారం "రండి రండి" అన్నాడు. అందులో సంతోషమే వున్నట్టుంది.

కొంచెం అనుమానంతో, కొంచెం అర్థం లేని భయంతో కృష్ణమూర్తి శేషావతారాన్ని విష్ చేశాడు. చాలాసేపు హస్కు వేసుకున్నాడు. శేషావతారానికి కష్టే పన్లేదు.

"మీ ఆవిణ్ణు చూస్తావా?" అన్నాడు శేషావతారం.

కృష్ణమూర్తి చాలా గాభరాపడి 'ఎందుకులే' అన్నాడు.

కమల ఎస్టాబ్లిష్ మెంట్ సెక్షన్లో పని చేస్తుంది. "ఆ పక్క వాళ్ళ సెక్షను." అన్నాడు దూరంగా ఓ బ్లాక్ ని చూపిస్తూ.

ఇద్దరూ క్యాంటిన్లో కాఫీతాగుతూ చాలాసేపు గడిపారు. శేషావతారం కమల మాట మళ్ళీ ఎత్తలేదు.

"ఏమిటి మూర్తీ అలావున్నావ్. ఒంట్లో బాగుండ లేదా?" అన్నాడు శేషావతారం.

కృష్ణమూర్తికి తనమీద అనుమానం దృఢమైంది. తనలో ఏదో మార్పొచ్చినట్లుగా వుంది. పొద్దున్న కమలకూడా అడిగింది

"లేదండి. ఏంలేదు. కొంచెం తలనొప్పిగా

ప్రేక్షకులకు, పాఠకులకు అభిమాన గ్రంథం ... నటులయ్యేవారికి
'A Must
సెట్ మీద నా తొలినాటి అనుభవం
నటరత్న ఎన్ టి ఆర్ అభినేత్రి సావిత్రి యశస్వి యస్వీర్ నవయువ హీరోలు శోభన్ బాబు, బాలయ్య తదితర 15 గురి నటీనటుల స్వీయ రచనలు.
చిత్రాలతో 92 పేజీలు వెల 1-50
డీలక్స్ బుక్స్ (శ్రీ ప్రింటర్స్)
ప్రకాశం రోడ్, విజయవాడ-2

వుంది. నేను సీతారామ రావుతో మాట్లాడి వస్తాను." అంటూ క్యాంటిన్ లోంచి బయటికి నడిచాడు కృష్ణమూర్తి.

శేషావతారం తన సీటుకు వెళ్ళిపోయాడని నిశ్చయించుకున్న తర్వాత, మెల్లిగా "ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్" వైపు నడిచాడు కృష్ణమూర్తి కమలకు కనిపించకుండా ఓ చెట్టుపక్కన నిలుచుని చూశాడు. కిటికీ ప్రక్కనే కమలసీటు. కమల టేబుల్ మీదికి వంగి మాట్లాడుతున్నాడు మరెవరో. కమల నవ్వుతోంది!

ఇలా "స్పైయింగ్" చేస్తున్నందుకు తనమీద తనకే అసహ్యమేసింది కృష్ణమూర్తికి. కాని ఓ నిర్ణయం వచ్చేసింది మనసులోకి. కమల చేసే అలాంటి పనేదో చూసి తెలుసుకోవాలి.

"ఏం కావాలి సార్? అంటూ ప్యూన్ వచ్చాడు అలా మునివేళ్ళమీద నిలబడిచూస్తున్న కృష్ణమూర్తి వైపు.

ఏం లేదంటూ కృష్ణమూర్తి పక్కకువెళ్ళిపోయాడు.

ఆఫీసులో కమల యింకా అందంగా కనిపించింది. అలంకరించుకుంటే కమల ఎంత అందంగా వుంటుందో. ఇంత అందమైనకమల అందానికి తప్పకి మైత్రి వుందేమో!

ఐదింటికి కమల ఆఫీసు కాంపౌండ్ దగ్గర "లైట్ పోల్"కు ఆనుకుని నిలబడ్డాడు. కమల ఐదున్నరవరకూ ఈవలకు రాలేదు. మరింత అనుమానమేసింది. విసుగొచ్చి వెళ్ళిపోదామనుకుంటున్నంతలో కమల మరో ఇద్దరు మొగాళ్ళతో బయటికొచ్చింది.

కృష్ణమూర్తి దాక్కున్నాడు. కమలా, వాళ్ళూ నడిచివెళ్లారు. కమలతోపాటు నడిచిన సైకిల్ మనిషి సందు మలుపులో సైకిలెక్కి వెళ్ళిపోయాడు. కమలా, మిగిలిన ఒకడూ నవ్వుకుంటూ నడుస్తున్నారు. సరిగ్గా వినిపించటం లేదుగాని కమలకూడా బిగ్గరగానే మాట్లాడుతోంది. వాళ్లిద్దరూ బస్ స్టాప్‌దాకా నడిచారు చాలా బస్సులొచ్చాయి. వెళ్ళిపోయాయి వాళ్ళు లాగే కబుర్లు చెప్పుకుంటున్నారు. ఎన్నో ఖాళీ బస్సులు చాలాసేపు ఆగి వెళ్ళినా వీళ్ళెక్కలేదు సంభాషణ మాంచి బిగువులో వుంది కాబోలు.

"ఇదా దీని సంగతి!" అనుకున్నాడు కృష్ణమూర్తి.

చివరికి వాళ్లో బస్సెక్కారు. బస్సెక్కుతూ కమల వెనక్కు చూసింది. తను కనిపించేవాడే జాగ్రత్త పడకపోతే. బస్సు కదలగానే తను రిక్షా ఎక్కి కూర్చుని బస్సు వెనకే వెళ్ళమన్నాడు బస్సు ఆగిన చోటల్లా కొంచెం వెనకగా రిక్షా కూడా ఆగేది. కమల "రాడ్" పట్టుకు నించుంది బస్సు, బాగా రద్దీగా వుంది. జనం ఒరుసుకుంటున్నారు.

కోఠీలో బస్సు దిగాల్సిన కమల ఆబిడ్స్‌లోనే దిగింది. వాడుకూడా దిగాడు!

కృష్ణమూర్తి గాభరాగా రిక్షాదిగి డబ్బులిచ్చే వాళ్ళు వెనక్కు నడిచివస్తున్నారు. సినిమాల వైపు! హోటళ్లవైపు కాకెక్కడ కనిపిస్తానోనని కృష్ణమూర్తికి భయమేసింది. గబగబా కళ్ళజోళ్ళ షాపులోకి దూరాడు. వాళ్ళు వెళ్ళిపోయారని నిశ్చయించుకుని ఇవతలికొచ్చాడు. కమల కనిపించలేదు. ఒళ్ళంతా కళ్లు చేసుకుని వెదికాడు. దూరంగా "జమరుద్" వైపు వాడితో నడుస్తోంది కమల! తనకేం చెయ్యాలో పాలుపోలేదు. వెనకే పరిగెత్తా పిచ్చిగా. మళ్ళీ భయం తను కనిపిస్తానేమోనని.

తను థియేటర్ చేరేవరకే వాళ్ళు లోపలికి వెళ్ళిపోయారు. ఇంకేం చెయ్యాలో తోచలేదు. మనసు మొద్దుబారిపోయింది తనూ ఓ టిక్కెట్టు కొని లోపలికెళ్ళాడు. బాల్కనీలోకే. అప్పటికే సినిమా స్టార్టయింది. గైడ్ టార్చివేసి సీట నంబర్లు చూపిస్తున్నాడు. కమలతో వచ్చినవాడు కమల చేయి పట్టుకుని నడుస్తున్నాడు. ఛీ! సిగ్గులేకుండా. ఇక్కడ కమల తనను గుర్తిస్తే పైగా వాళ్ళపక్కనే కూర్చోవాలి గూడాను...

గబగబా ఇవతలికొచ్చేశాడు కోపంతో బుసకొడుతూ. క్షణంలో కోపం నిర్వీర్యమైంది కాళ్లల్లో సత్తువపోయింది. అడుగులు తడబడగా నడిచాడు.........

ఇదిగో! యేమండి." అన్నారెవరో—

తలెత్తాడు ఎవరు? కమల! కమలకాదు, కమల కావటానికి వీల్లేదు. కమల వాడితోపాటు సినిమాలో వుంది. చాలా సీరియస్‌గా చూస్తూ, టాయ్ ఎంపోరియంలోంచి బయటికొచ్చి "బావుందా?" అంది మోటారు కార్ను చూపించి.

కృష్ణమూర్తి మొహంలో నెత్తురు లేదు.

తనేం జవాబిచ్చాడో కృష్ణమూర్తికి తెలియ లేదు. కాని మళ్ళీ కమలే! ఎలా వచ్చింది?

ఇంటికి వెళదామా, లేక మీరు తర్వాత వస్తారా? అంది కమల.

కృష్ణమూర్తి ఏం మాట్లాడలేక నవ్వాడు. అది వెకిలిగా వచ్చినట్లుంది.

కమల రిక్షా మాట్లాడగానే రిక్షా ఎక్కి కూర్చున్నాడు.

రిక్షావాడు టాప్ వేశాడు.

రిక్షా కదిలిన మరుక్షణం చీర కొంగును వుండలాగా చేసి నోట్లో కుక్కుని ఆపుకోలేక ఏడ్చేసింది కమల.

కృష్ణమూర్తి విరసంగా కమల భుజంమీద చెయ్యేశాడు.

"నన్ను క్షమించు కమలా.

కమల ఏడుపు ఇంకా ఎక్కువ అయింది. రిక్షావాడు అనుమానంగా వెనక్కితిరిగి చూశాడు

"కమలా, వూరుకో, నన్ను క్షమించు! ప్లీస్" అన్నాడు కృష్ణమూర్తి.

"నామీద మీకా పాడు అనుమానం ఎలా వచ్చిందండీ." అంది కమల.

కృష్ణమూర్తి కమలభుజంమీద చేత్తో రెండు మూడుసార్లు తట్టాడు. పశ్చాత్తాపం అభిమానం అందులో మిళితమై ప్రకటిత మయ్యాయి.

"పొద్దున్న ఆఫీసుకు వచ్చారటగా, శేషావతారంతో సీతారామారావుతో కలుస్తానన్నారటగా, ఇందాకా మా కొలీగ్‌కూడా మిమ్మల్ని బస్సులోంచి చూపించాడు... అంది కమల ఏడుపును కోపంలోకి మారుస్తూ.

"కమలా శేషావతారం చెప్పాడు...." అని అనబోతుంటే విసుగ్గా కృష్ణమూర్తి చేయి తన భుజంమీదినించి తీసేస్తూ,

"వాడు చెబితే మాత్రం మీరెలా నమ్ముతారండీ.. మీ వివేకమేమైంది? నాగురించి ఎవరేంచెప్పినా నమ్ముతారన్నమాట ఇన్నేళ్ళ తర్వాత ఇదేనా మీరు నాగురించి తెలుసుకున్నది?" అని కమల మళ్ళీ ఏడుపు లంకించుకున్నది.

"కమలా, ఆక్చ్యువల్లీ—" అని కథ మొదలు పెట్టబోయాడు కృష్ణమూర్తి.

ఇల్లు వచ్చింది.

